అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# అధికారుల నిర్లక్ష్యంవల్ల ఆగిపోయి ఉన్న పోడు పట్టాలను ఇవ్వాలని సిపిఐ డిమాండ్



**విశ్వసేన వాయిస్ ,ఆగష్టు 31, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా చిట్టి రామవరం తండాకు చెందిన అర్హులైన నిరుపేద కుటుంబాలకు తక్షణమే పోడు పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని 19వ డివిజన్ సిపిఐ నాయకులు బానోతు శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. గత తెలంగాణ ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆనాడు ఆగిపోయిన పోడు పట్టాలను చిట్టి రామవరం ప్రాంత గిరిజన లంబాడి దారులకు పోడు పట్టాలు ఇచ్చి గిరిజన రైతులను ఆదుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. గరిపేట గ్రామపంచాయతీ గ్రామ పరిధిలోని అంబేద్కర్ నగర్ బీట్ లోని ఫారెస్ట్ భూమి కంపార్ట్మెంట్ నెం. 1 సర్వే నంబర్ 20 లో గల ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఫారెస్ట్ పోడు భూములను గత 1980 నుండి 45 సంవత్సరాలుగా మా పూర్వీకుల కాలం నుండే పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ ఉండగా గత ప్రభుత్వం పోడు రైతులందరికి పోడు పట్టా ఇస్తానని వందలో 50% కూడా పోడు పట్టాలు ఇవ్వకుండా కొంతమందికే పట్టాలు ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం మాత్రం పోడు పట్టాల ఊసే తీయడం లేదు సిపిఐ పార్టీ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పోడు సాగులో గిరిజన ఆరాధ్య అమ్మవార్లను మా కుల దేవతలు శీతల భవాని ని పూజించడం జరిగింది. పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండగా 54 ఎకరాలలో కేవలం 18 ఎకరాలు మాత్రమే ఇచ్చి మా తాత ముత్తాతల నుంచి వచ్చిన మా భూముల నుండి మమ్మల్ని దూరం చేస్తున్నారని చిట్టి రామవరం రైతులు బాధపడుతున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ తెగలు ఇతర పరంపరాగాత అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 మరియు నిబంధనలు 2012 అటవీ మా భూమి మొత్తం 54 ఎకరాలు ఉండగా అందులో నుంచి 18 ఎకరాలు మాత్రమే పట్టాలు ఇచ్చారు మిగిలిన భూమినీ గిరిజన రైతులకు ఇవ్వకుండా అధికారులు అడ్డుపడుతున్నారని పోడు రైతులను మాయ మాటలు చెప్పి కొత్త మంది కే పట్టాలు ఇచ్చినారు. మిగతా పోడు రైతులకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అన్యాయమైన పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి రామవరం తండా పోడు రైతులు ప్రజలు, నాయకులు మూడు రమేష్ నాయక్, గూగులోత్ బుజ్జి, భూనోత్ కిషన్, బానోత్ రాము తదితరులు పాల్గొన్నారు....

# ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్ట్ విధానాలను వెతిరేకిద్దాం

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్




**విశ్వసేన వాయిస్ ,ఆగష్టు 31, ఖమ్మం:** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సమావేశం 2025 ఆగస్టు 29,30,31 న ఖమ్మంలో జరిగింది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి యొక్క సర్వవ్యాప్త ఫాసిస్ట్ పాలన పట్ల తన తీవ్రమైన ఆందోళనను మరియు బలమైన వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది. ఈ ఫాసిస్ట్ శక్తి, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మన స్వంత స్వాతంత్ర్య ఉద్యమం ఫలితంగా వచ్చిన భారత సమాజం యొక్క లౌకిక స్వభావాన్ని నాశనం చేస్తూ ప్రస్తుత సర్వమత సహజీవన సమాజాన్ని ధ్వంసం చేసి "హిందూ రాజ్యం" స్థాపన అనే అంతిమ లక్ష్యాన్ని సాధించడానికి క్రూరంగా ప్రయత్నిస్తోంది. అలాగే వారు భారత యూనియన్ యొక్క సమాఖ్య స్వభావాన్ని నాశనం చేయడానికి మరియు దానిని కేంద్రీకృత ఏకీకృత రాజ్యంగా మార్చడానికి మరియు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కకావికలం చేయడం ద్వారా నగ్న ఉగ్రవాద నియంతృత్వాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎ స్ ఐ ఆర్ ) పేరుతో వారు పెద్ద సంఖ్యలో ఓటర్లను ముఖ్యంగా మన సమాజంలోని బలహీన వర్గాలను ఓటు హక్కును రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రభుత్వం అనే నెపంతో వారు ప్రతిపక్ష ప్రభుత్వాలను తొలగించడానికి 130వ రాజ్యాంగ సవరణను ప్రవేశపెట్టారు. కార్మిక వర్గం, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, ముస్లింలు, క్రైస్తవులు, గిరిజనులు మరియు దళితులపై నిరంతర దాడి జరుగుతోంది. భిన్నాభిప్రాయాలను మరియు విమర్శనాత్మక హింసను అణిచివేసేందుకు వారు దేశద్రోహ ఆరోపణలతో జర్నలిస్టులపై దాడి చేస్తున్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది ప్రతిపక్ష పార్టీల ఉపరాష్ట్రపతి అభ్యర్థి విస్తృతంగా గౌరవించబడే న్యాయమూర్తి (రిటైర్డ్) సుదర్శన్ రెడ్డిపై ఆర్ఎస్ఎస్ , బిజెపి తప్పుడు ఆరోపణలు చేస్తోంది. కానీ, ఇప్పుడు ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్ట్ దాడికి కేంద్రబిందువు మొత్తం దక్షిణ భారతదేశం వారు గవర్నర్లను ఉపయోగించుకుంటున్నారు. డీలిమిటేషన్ ఆయుధాన్ని ఉపయోగించి దక్షిణం నుండి పార్లమెంటు సభ్యుల సంఖ్యను తగ్గించడానికి, హిందీ భాషను విధించడానికి ప్రయత్నిస్తున్నారు. మరియు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య డబ్బు పంపిణీ గురించి బాగా స్థిరపడిన ఆర్థిక విధానాలను కూడా నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది సమాఖ్యవాదంపై మొత్తం మీద దాడి




ఈ విధంగా, మోదీ ప్రభుత్వం భారత ప్రజలపై ఇంత క్రూరంగా దాడి చేస్తూ, "విశ్వ గురువు" మరియు 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని చెప్పుకుంటున్నప్పటికీ ఈ ప్రభుత్వం భారతీయ ప్రజల ప్రయోజనాలను ముఖ్యంగా రైతుల మరియు చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రయోజనాలను సున్నితంగా వదులుకుంటోంది. అమెరికన్ పత్తిపై దిగుమతి సుంకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం మరియు పరిమితిని 2025 సెప్టెంబర్ 30 నుండి డిసెంబర్ 31 వరకు పొడిగించడం పత్తి సాగుదారులకు ప్రమాద సంకేతం.

అంతేగాక 11 సంవత్సరాల నరేంద్ర మోదీ-అమిత్ షా ల పాలన దేశంలో ఆర్థిక అసమానతలను తీవ్రంగా పెరగటం వలన దేశంలోని ఒక శాతం కుబేరుల చేతుల్లో దేశం యొక్క మొత్తం సంపదలో 42 శాతం పోగుబడగా దిగువన ఉన్న 50 శాతం మంది ప్రజలకు మొత్తం దేశ సంపదలో మూడు శాతం ముష్టి మాత్రమే మిగిల్చింది. వీరిలో 70 శాతం హిందువులే. ఈ గణాంకాలు బిజెపి యొక్క రామరాజ్య నినాదం డొల్లతనాన్ని వెల్లడి చేస్తుంది. ఈ తీవ్రమైన పరిస్థితిలో ఆర్ఎస్ఎస్, బిజెపి దాడులకు నిరసనగా మరియు మన రాజ్యాంగం యొక్క 'మనం ప్రజలు' అనే భావన ను కాపాడటానికి మన రాజ్యాంగం యొక్క ప్రవేశిక పేర్కొన్న సమాఖ్యవాదం, లౌకికవాదం మరియు మన దేశ ప్రజాస్వామ్య గణతంత్ర స్వభావాన్ని రక్షించడానికి, తెలంగాణరాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పూర్తైన వెంటనే హైదరాబాద్ లో అఖిల భారత సదస్సును నిర్వహించాలని మా పార్టీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి మేము విప్లవ కమ్యూనిస్టు లను మరియు అన్ని వామపక్ష శక్తులను మరియు ప్రజాస్వామ్య శక్తులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తాము. ఈ విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శులు పోటు రంగారావు, సుభాష్ దేవ్, కేంద్ర కమిటీ సభ్యులు దేవవ్రత శర్మ,కెజే రామచందర్, కే రమణ, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఉమాకాంత్, పూజారి కృష్ణ గోగోయ్, భిమల్ పాండే, వి కృష్ణ, కే సూర్యం, సి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.